# రాజధాని గ్రామాల్లో ఏఎంఆర్డీఏ కమిషనర్ పర్యటన

**తుళ్ళూరు గ్రామీణం, న్యూస్‌టుడే:** రాజధాని అమరావతిలోని పలు గ్రామాల్లో శనివారం ఏఎంఆర్డీఏ కమిషనర్ విజయకృష్ణన్ పర్యటించారు. తుళ్ళూరు మండలంలోని మల్కాపురం, రాయపూడి, మంగళగిరిలోని కురగల్లు గ్రామాలను పరిశీలించారు. వినూత్న, స్థిరమైన ఆధునిక పట్టణాల రూపకల్పనలో భాగంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద ఎంపికైన మల్కాపురం మండల పరిషత్ పాఠశాల నిర్మాణ సన్నాహక పనులను పరిశీలించారు. అధికారులతో వాటి పురోగతి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కోనేరులో మురుగునీరు కలిసి అపరిశుభ్రంగా మారుతోందని గ్రామస్థులు ఆమె దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆమె కోనేరు వద్ద డ్రైనేజ్ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. అక్కడి నుంచి రాయపూడి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణం చేపట్టనున్న ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తదుపరి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తనిఖీ చేసి ఉపాధ్యాయులకు సలహాలు ఇచ్చారు. ఆమె వెంట తుళ్లూరు ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఏఈ జగదీశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.



రాయపూడిలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ విజయకృష్ణన్